క్లుప్తంగా

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిలప్‌చెడ్(నర్సాపూర్): సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని భుజిస్తేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటామని చిలప్‌చెడ్ మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. సోమవారం ఆమె మండల పరిధిలోని చిటుకుల్ గ్రామ శివారులోని కేజీబీవీ విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించి, పోషకాహారం తింటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, రాగులు, బెల్లం తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ముందుండాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణిస్తూ, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని నర్సాపూర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వెంకటరమణ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని చండూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనాన్ని ప్రారంభించారు. గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు వచ్చిన అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.. ముదిరాజులు ఐక్యంగా ఉండాలని, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జయరాంరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు గ్యాలబోయిన నర్సింలు, సత్యం, రమేశ్, తలారి నర్సింలు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

రామాయంపేట(మెదక్): అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) 30వ జాతీయ మహాసభలకు సంబంధించి కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా కార్యదర్శి దినకర్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. నిట్, మెడికల్ ఎంట్రన్స్‌ను ప్రాంతీయ భాషల్లో నిర్వహించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దినకర్ ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాజు, పాపయ్య, వంశీ, ప్రవీణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఎంపీ జాడ చెప్పండి

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎంపీగా గెలిచిన కొత్త ప్రభాకర్‌రెడ్డి ఒక్కసారి కూడా మా గ్రామాలకు రాలేదని కన్పించకుండా పోయిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని వెతికి పెట్టాలని మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు మోహన్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు రవిచంద్‌నాయక్ ఉన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన ముదిరాజ్ నాయకులు


ఎమ్మెల్సీని సత్కరిస్తున్న నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఎన్నికల్లో ముదిరాజ్‌లకు తగిన ప్రాధాన్యం కల్పించేలా చొరవ చూపాలని కోరినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామిముదిరాజ్ తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో రాములు, సత్యనారాయణ, కుమార్, నర్సింలు, సిద్ధిరాములు, రవి, బాగులు ఉన్నారు.

మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగిని తొలగించండి


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్ కలెక్టరేట్: మున్సిపల్ కార్యాలయంలో అక్రమంగా 8 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న రిటైర్డ్ ఉద్యోగి రాజేందర్‌ను వెంటనే తొలగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజేందర్ అనే వ్యక్తి రికార్డ్ అసిస్టెంట్‌గా రిటైర్డ్ అయినప్పటికీ అదే పోస్టులో 8 ఏళ్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. రాజేందర్‌ను తొలగించి ఆస్థానంలో అర్హులైన ఇతర అధికారులకు అవకాశం ఇవ్వాలన్నారు. అలాగే అక్రమాలకు పాల్పడుతున్న నర్సాపూర్ ఇన్‌చార్జ్ కమిషనర్ రాజ్‌గోపాల్ వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల జిల్లా కన్వీనర్ రామస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్‌రాజ్, కిరణ్, రాములు, ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటంకాలు సృష్టించడం సరికాదు


నర్సాపూర్‌లో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సీఐటీయూ నాయకులు

నర్సాపూర్: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా సమ్మె చేపడితే అధికారులు సమ్మెను విచ్ఛిన్నం చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదవరెడ్డి, నాగరాజు అన్నారు. సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సంఘం నాయకులు ఉద్యోగులు అన్నపూర్ణ, విజయ, వరలక్ష్మి, ఫరీదా, సువర్ణ, ధనలక్ష్మి, విజయ, మంజుల, స్వాతి తదితరులు పాల్గొన్నారు. సమ్మెలో భాగంగా పలు నినాదాలు చేశారు.

అల్లాదుర్గం(మెదక్): అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అల్లాదుర్గం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను మూసి వేసి సమ్మె చేపడుతున్నారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగ భద్రత, పర్మినెంట్ ఉద్యోగులుగా ప్రకటించి రూ.26 వేల వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రతీరోజు అంగన్‌వాడీ కేంద్రాలు తెరవాలి


చిలప్‌చెడ్(నర్సాపూర్): పిల్లలతో మాట్లాడుతున్న శశిప్రభ, సంతోషిమాత

చిలప్‌చెడ్(నర్సాపూర్): అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో పాల్గొన్నా.. ప్రతీరోజు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలు తెరవాలని చిలప్‌చెడ్ మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిట్కుల్ అంగన్‌వాడీ కేంద్రం-1 ను సంతోషిమాతతో పాటు, ఎంపీడీఓ శశిప్రభ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సమ్మెలో ఉన్న సమయం ప్రకారం కేంద్రాలు తెరవడంతో పాటు, పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు మెనూ ప్రకారం ఆహారాలు అందజేయాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు ఎప్పటికప్పుడు చూస్తుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి తిరుపతి, ఏపీఎం ప్రేమలత పాల్గొన్నారు.

తాళాలు పగులగొట్టి కేంద్రాలను తెరిచి..

శివ్వంపేట(నర్సాపూర్): అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో ఉండడంతో ప్రత్యామ్నాయంగా ఐసీడీఎస్ సిబ్బంది పలు కేంద్రాల తాళాలు పగులగొట్టి తెరిచారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు వారి కేంద్రాలకు తాళాలు వేసి నర్సాపూర్ తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలకు వెళ్లారు. కార్యకర్తలు సమ్మె చేస్తే కేంద్రాలు యథావిధిగా ఇతర సిబ్బందితో నడిపించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ చేశారు. ఐకేపీ సిబ్బందితో కేంద్రాలు నడిపించేందుకు గాను ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సంతోష, వసుమతి కేంద్రాల వద్దకు రావడంతో పలు కేంద్రాలు తాళాలు వేసి ఉన్నాయి. దీంతో సూపర్‌వైజర్లు తాళాలు పగలగొట్టి ఐకేపీ సిబ్బందితో పలు కేంద్రాల నిర్వహణ చేపట్టారు.

ఆశవర్కర్ల ముందస్తు అరెస్ట్


నిజాంపేటలో ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసిన ఆశవర్కర్లు


శివ్వంపేట(నర్సాపూర్): ఆశలకు సంఘీభావం తెలుపుతున్న మహేందర్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆశ సిబ్బందిని అరెస్టు చేయడం అక్రమమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులో తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న ఆశ కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వారికి సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు వీరమణి, సబితా, లావణ్య, లక్ష్మి, అంజలి తదితరులు ఉన్నారు.

కౌల్దారం(నర్సాపూర్): మండల కేంద్రంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసిన వారిలో ఆశ వర్కర్లు గీత, రాములమ్మ, చంద్రకళ, సబిత, రాణి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసిన వారిలో ఆశవర్కర్లు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసిన వారిలో ఆశవర్కర్లు ఉన్నారు.

జిల్లా అభివృద్ధికి పోరాడుతాం

చిన్నశంకరంపేట(మెదక్): మెడికల్ కళాశాల కోసం ఈ నెల 14న నిర్వహించనున్న బంద్‌కు ప్రతీ ఒక్కరు సహకరించాలని పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా అధివృద్ధికి సంబంధించిన పనుల విషయంలో పోరాటం చేస్తామని, మెడికల్ కళాశాల కోసం జరిగే ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఆయనతో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మోహన్‌నాయక్, రవిచంద్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

తూప్రాన్: యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివేకానంద కాలనీవాసుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా స్వామి వివేకానంద విగ్రహం, నర్సాపూర్ చౌరస్తా వద్ద శివాజీ విగ్రాహం పునఃప్రతిష్ఠకు చైర్మన్ శంకుస్థాపనలు చేశారు. అనంతరం పట్టణంలోని 2వ వార్డులో నిర్మించిన వైకుంఠ ధామాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు వెంకటేష్, శ్రీశైలంగౌడ్, సత్య లింగం, మామిండ్ల కృష్ణ, నారాయణ గుప్తా, వేంకట్‌గౌడ్, రఘుపతి, నర్సొజీ తుమ్మెట శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, కమ్మరి శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వసతుల కల్పనకు కృషి

హవేళీఘనపూర్(మెదక్): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో ఆర్‌వీఎం కింద మంజూరైన రూ.75లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి పనులను పరిశీలించారు. అందరికి సమాన విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం మధుమోహన్, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ యాదగిరి ఉన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఫిర్యాదు



మెదక్ కలెక్టరేట్: ఉపాధ్యాయ బదిలీల్లో కొంతమంది ఉపాధ్యాయులు బదిలీల్లో లబ్ధి పొందేందుకు నకిలీ ధృవ పత్రాలు సృష్టించి తప్పుడు సమాచారం ఇస్తున్నారని తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్ ఆరోపించారు. సోమవారం కలెక్టర్ రాజర్షీషాను కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మామిడి సుధాకర్‌రెడ్డి, మాధవారెడ్డి, ఎస్ఎస్ఏ రాష్ట్ర జేఏసీ అధ్యక్షురాలు కవిత, జిల్లా ప్రధాన కార్యదర్శి పాషా, గట్టయ్య, రాజశేఖర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి రోగుల తాకిడి


కొడిపల్లి పీహెచ్‌సీలో ఓపీ విభాగంలో జనం

కొడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కొడిపల్లిలోని పీహెచ్‌సీలో సోమవారం రోగుల తాకిడి అధికమైంది. పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఫర్నాజ్ ఓ వైపు ఓపీ, మరో వైపు గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జలుబు, కీళ్ల నొప్పులు అధికంగా ఉండగా, జ్వరం సైతం పలువురికి ఉందన్నారు. వాతావరణ మార్పుల కారణంగా జలుబు సాధారణ జ్వరం ఉందన్నారు. చికిత్సలు చేసి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గర్భిణులకు డాక్టర్ ఫర్నాజ్ వైద్యపరీక్షలు చేశారు. అనంతరం అవసరం ఉన్న వారికి రక్త, మూత్ర పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఓపీ 240, ఏఎన్‌సీ 64 మందికి పరీక్షలు చేశారని చెప్పారు.

ఘనంగా మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ


ధాతున్యాసం చేస్తున్న భక్తులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, శాంతిపఠనం, గర్తన్యాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, శిలాన్యాసం పూజలను నిర్వహించి యంత్ర ప్రతిష్ఠాపన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం బలి, పూర్ణాహుతి, శాంతి కల్యాణం కలషమార్జనంతో పూజలు ముగించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీపీ శ్రీనివాస్, పురోహితులు రఘురాంశర్మ బృందం నిర్వాహకులు పవన్, ఆగం, స్వామి, రవి, నగేశ్ వార్డు మెంబర్లు , భక్తులు పాల్గొన్నారు.

పంటల రక్షణకు చర్యలు తీసుకోవాలి

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ ఏఓ రాజేశ్‌కుమార్ రైతులకు సూచించారు. సోమవారం తిరుమలాపూర్ శివారులో రైతులు సాగు చేసుకుంటున్న పత్తిపంటను ఆయన పరిశీలించారు. ఎర్రనల్లి, తామర పురుగులతో ప్రస్తుతం పత్తి రోగాల బారిన పడుతున్నాయని, దీంతో రైతులు ఆందోళన చెందొద్దన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని హసన్ మహమ్మద్‌పల్లి గ్రామంలో ఏడీఏ రాంప్రసాద్ పత్తిపంటలను పరిశీలించారు. పంట వడలిపోతే లీటర్ నీటికి 3 గ్రా చొప్పున కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి మొక్క అడుగు భాగం తడిసేలా 5-7 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. పంట త్వరగా ఎదగడానికి లీటర్ నీటికి 19:19:19 ల వంటి పోషకాలను పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఇందులో ఏఈఓ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

సాగుపై అవగాహన

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతి రైతుకు వ్యవసాయ సమాచారం తెలిస్తే పంటసాగులో సరైన జాగ్రత్తలు పాటిస్తాడని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు అన్నారు. వారు తమ శిక్షణలో భాగంగా సోమవారం మండలంలోని చిట్కుల్ రైతువేదికలో గ్రామం, నేలలు, పంటలసాగు, రైతు వాడిన ఎరువులు తదితర వాటి మ్యాప్ వేసి, ప్రజాప్రతినిధులకు, రైతులకు, విద్యార్థులు చిట్కుల్ గ్రామస్థితిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యుడు పోచయ్య, కార్యదర్శి తిరుపతి, ఏఈఓ రమ్య, అగ్రికల్చర్ విద్యార్థులు ప్రణవ్, సాయి, నితిన్, అన్షిత్, విజయ్, రైతులు పాల్గొన్నారు.

వడ్డీతో సహా రుణమాఫీ చేయండి

కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): రైతులకు ఏకకాలంలో వడ్డీతో సహా రుణమాఫీ చేయాలని తూప్రాన్ - నర్సాపూర్ హైవేపై కాంగ్రెస్ నాయకులు బైటాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని వాపోయారు. రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సివస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మీకాంతరావు, మండలాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అశోక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్దశంకరంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన మంజులకు మంజరైన రూ.1 లక్ష చెక్కును నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, సర్పంచ్ నరేశ్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

పెద్దశంకరంపేట(మెదక్): శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైస్‌మిల్లర్లు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైస్‌మిల్ సభ్యులు రవీందర్, శ్రీను, సంతోష్, రమేశ్ గుప్తా, నరేశ్, ఆలయ కమిటీ చైర్మన్ పద్మబాపురాజు, సభ్యులు సీతారాం, శంకరయ్య, రాజుపటేల్, అర్చకుడు సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

కౌల్దారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటలోని సంగమేశ్వర ఆలయంలో భక్తులు శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డులో సోమవారం బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు వార్డులో పర్యటించి సమస్యలతో పాటు సీసీ రోడ్లతో పాటు మురుగు కాల్వలను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి వార్డు ప్రజలు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. త్వరలో మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని సీసీ రోడ్లతో పాటు మురుగు కాల్వల నిర్మాణం చేపడుతామని చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అనిల్‌కుమార్, గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన


ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న సునీతారెడ్డి

కౌల్దారం(నర్సపూర్): మండలంలోని వనదుర్గాదేవి సన్నిధికి వెళ్లే మార్గమధ్యంలో చిన్నగనాపూర్ గ్రామ శివారు కురవగడ్డ వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత సురోత్తంరెడ్డి, జెడ్పీటీసీ మేఘమాల, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మెదక్ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, నరేందర్ రెడ్డి, నాయకులు యాదయ్య, నర్సింలు, యాదగిరి, కాశీనాథ్, రాజాగౌడ్ మనోహర్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.


మనోహరాబాద్(తూప్రాన్): పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కోనాయపల్లి(పీటీ)లో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ఠ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ విగ్రహ స్థాపన, ధ్వజస్తంభం స్థాపన చేశారు. దేవాలయం వద్ద రాము పంతులు, వేద పండితులు ఆధ్వర్యంలో ప్రతిష్ఠ, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ దంపతులు, సర్పంచ్ ప్రభావతి, గ్రామస్తులు పూజలు చేశారు. హనుమాన్ దేవాలయ ప్రతిష్ఠకు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు నాగభూషణం, పూల అర్జున్, నాయకులు పురం రవి, వెంకట్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ తప్పిదాలు సరిచేశాకే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

మెదక్: ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టులో తప్పిదాలు సరిచేశాకే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ కోరారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో డీఈఓకు ఆ సంఘం బాధ్యులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

◆ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ

రేగోడ్(మెదక్): కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మహిళా నేత త్రిష దామోదర్ అన్నారు. పల్లె పల్లెకు త్రిషమ్మ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోచారం గ్రామంలో సోమవారం పర్యటించారు. ప్రజల యోగక్షేమాలను తెలుసుకున్నారు.

◆ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సురేందర్‌నాయక్

చిన్నశంకరంపేట(మెదక్): బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని టీ.మాందాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సురేందర్‌నాయక్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి నియామక ఉత్తర్వులు అందించారు. బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

◆ ఉర్దూ మీడియంలో ఖాళీలు భర్తీ చేయండి

మెదక్: మెదక్ జిల్లాలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇంతియాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ యూసుఫ్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ రియజుద్దీన్, రాష్ట్ర సభ్యులు హామెద్ బిన్ హుస్సేన్ సోమవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌కు వినతిపత్రం ఇచ్చారు.

◆ ఉచితంగా కుట్టు మిషన్లు

రామాయంపేట(మెదక్): కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి అనువుగా ఉంటుందని నార్సింగి ఎంపీపీ చిందం సబిత పేర్కొన్నారు. నార్సింగి మండల కేంద్రంలో కొనసాగుతున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సోమవారం సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం న్యాక్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తుందని, ఒక్కో బ్యాచ్‌లో 30 మందిని ఎంపిక చేసి వారికి 90 రోజులుశిక్షణ ఇస్తారన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు విష్ణువర్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ విద్యార్థులకు కంటి పరీక్షలు

కొడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కొడిపల్లిలో ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు సోమవారం వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. 15 మందికి దగ్గర దూరం చూపు సమస్య ఉన్నట్లు గుర్తించి పీహెచ్‌సీకి రెఫర్ చేశారు. దీంతో గురుకులు పాఠశాల ఏఎన్ఎం జ్యోతి రెఫర్ చేసిన విద్యార్థులకు పీహెచ్‌సీకి తీసుకురాగా డాక్టర్ శ్రీకాంత్ పరీక్షించారు. బుధవారం కంటి వైద్య నిపుణులకు గురుకుల పాఠశాలకు పంపిణీ మరోసారి చికిత్సలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

◆ సన్మానం

నర్సాపూర్: గాలి అనిల్‌కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గాలి అనిల్ కుమార్, ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతి, ఎంఈఓ బుచ్చానాయక్, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, రవీందర్‌రెడ్డి, మల్లేశ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నార్సింగి తహసీల్దార్ కరీంను సోమవారం మండలంలోని భీంరావుపల్లి గ్రామస్తులు సన్మానించారు. బీఆర్ఎస్ నాయకుడు, వార్డు సభ్యుడు బోయిని భూషణం ఆధ్వర్యంలో సన్మానించారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటర్ లిస్టులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ విషయమై గ్రామంలో యువకులను చైతన్య పర్చాలని సూచించారు. బీసీ సంఘం నార్సింగి మండలాధ్యక్షుడు యాదగిరి, భూషణం, పాల్గొన్నారు.

◆ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు కాంప్లెక్స్ హెచ్ఎంల మద్దతు

పాపన్నపేట(మెదక్): డిమాండ్ల సాధన కోసం వారం రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా మండలంలోని నాలుగు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు సోమవారం మద్దతు పలికారు.